ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
శనివారం 15, నవంబర్ 2025

## రేపటి తెలంగాణ భవిష్యత్తు
# నేటి బాలలపై ఆధారపడి ఉంది

❖బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

❖మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్, నవంబర్ 14, ప్రభాతవార్త

రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా సంక్షేమ అధికారి మిగతా 2లో..




## రెండు పడకల ఇండ్లలో
# మౌలిక వసతులు కల్పించాలి

■ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కాగజ్‌నగర్ రూరల్,నవంబర్ 14, ప్రభాతవార్త :

నిరుపేదల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు పడకల ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బోరిగాం గ్రామ శివారులో నిర్మాణాలు పూర్తి అయిన రెండు పడక గదుల ఇండ్లను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, విద్యుత్ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో మోలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఇండ్లలో విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మురుగు కాలువల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి ఇండ్లను ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఇండ్ల మధ్యలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించాలని, నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావు, గృహ నిర్మాణ శాఖ డి ఈ ఈ వేణుగోపాల్, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, తహసిల్దార్ మధుకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ పురోగతి కోసం కలిసి నడుద్దాం

### ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్

ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త

దేశ పురోగతి కోసం మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా కలిసి నడుద్దామని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరా భారత్ ఐక్యత మార్చ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సమీకృత కలెక్టరేట్ భవనం నుండి కొముురం భీం చౌరస్తా మీదుగా తిరిగి సమీకృత కలెక్టరేట్ కు సాగింది. ఈ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ దేశం కోసం, ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశారని, స్వాతంత్రోద్యమ మిగతా 2లో..

# ఉద్యోగాల పేరుతో ఆన్లైన్ మోసం..



✹ముగ్గురి అరెస్టు

✹వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

కాగజ్‌నగర్, నవంబర్ 14, ప్రభాతవార్త

ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఆన్లైన్‌లో అప్పగింతలు తీసుకున్న ముఠాను కుమురం భీం జిల్లా పోలీసులు పొదుగు నుంచి బయటకు తీశారు. మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఆపరేషన్‌లో పట్టుకున్నారు. ఎస్పీ కాంతి లాల్ పాటిల్ కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రాలతో పాటు పలు ప్రాంతాల ప్రజలకు ఉద్యోగం కల్పిస్తాం అనే పేరుతో అనుమానాస్పద సందేశాలు పంపినట్లు తెలిపారు. వాటిని విశ్వసించిన పలువురు బాధితులు నిందితులు సూచించిన ఖాతాలకు ఆన్లైన్ ద్వారా మొత్తాలు బదిలీ చేశారు. తరువాత ఉద్యోగం రాక, డబ్బులు తిరిగి అందక నిరాశ చెందిన బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో కేసులు నమోదు అయ్యాయి. బ్యాంక్ ఖాతాల ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌కు చెంది కడవల భవేష్మ, రాథోడ్ రాహుల్ హజా భాయ్,సాహు ప్రదీప్ అనే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.ఆన్లైన్ మోసాలకు జాగ్ర!తెలియని వ్యక్తులకు నగదు పంపొద్దని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయవద్దని ఎస్పీ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. మోసపోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు మిగతా 2లో..

# పిల్లల ఎదుగుదలపై తల్లితండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:

పిల్లల ఎదుగుదల, ప్రవర్తనపై తల్లితండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి బాలల దినోత్సవం మిగతా 2లో..



## రేపటి తెలంగాణ భవిష్యత్తు
## నేటి బాలలపై ఆధారపడి ఉంది

(మొదటి పేజీ తరువాయి )

రౌఫ్ ఖాన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2047 రైసింగ్ తెలంగాణ విజన్‌లో పిల్లల పాత్ర అత్యంత కీలకమైనదని, రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 0-18 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ పిల్లలుగా పరిగణించబడతారని, పిల్లలకు రాజ్యాంగం చట్టపరమైన హక్కులను కల్పించిందని, వీటిపై బాలలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమ ప్రతి హక్కును తెలుసుకోవాలని, దాడులు, వేధింపులను నిర్మూలించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా, ధైర్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా "మా రోజు - మా హక్కు" నినాదంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి చైతన్య పరచడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సంతకాల సేకరణ చేపట్టి, బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ కట్ చేసి బాలలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ పురోగతి కోసం కలిసి నడుద్దాం

(మొదటి పేజీ తరువాయి )

పోరాటంలో తన వంతు పాత్ర పోషించి, స్వాతంత్ర్యానంతరం దేశంలోని ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. వ్యూహాత్మక దృఢత్వం, విలీన సాధనం ద్వారా ఎన్నో రాజరిక రాజ్యాలను విజయవంతంగా ఏకం చేసి భారత దేశాన్ని ఒక సమగ్రమైన, స్థిరమైన దేశంగా మలిచారని తెలిపారు. ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించి దేశ ఆర్థిక రంగాన్ని సమిష్టిగా బలోపేతం చేద్దామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ తొలి హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా ఎన్నో ఉన్నతమైన పదవులలో పని చేసి దేశ సమగ్ర అభివృద్ధిలో పాలుపంచుకున్నారని, వల్లభాయ్ హయాంలో ఏర్పాటు అయిన సంస్థలు నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు హరీష్‌బాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశ ఐక్యత, పటిష్టత, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేరా భారత్ కార్యక్రమం ఇంచార్జ్, జిల్లా యువ అధికారి శైలి బెల్లాల్, నోడల్ అధికారి రమాదేవి, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి అష్వాద్, జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పిల్లల ఎదుగుదలపై
## తల్లితండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి )

సందర్భంగా నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లితండ్రులు పర్యవేక్షించాలని, విద్య నాణ్యత, బోధన వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల గైర్హాజరును పరిశీలించి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నాణ్యతను మరింత మెరుగుపరచడానికి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయం అవసరమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవడంలో సరైన సూచనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో ఆన్లైన్ మోసం..

(మొదటి పేజీ తరువాయి )

గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. తెలియని వ్యక్తులకు నగదు పంపకూడదని,అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**నస్పూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహం, రక్తపోటులను నియంత్రించవచ్చని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన మధుమేహం, రక్తపోటు పరీక్షల కార్యక్రమానికి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, వైద్యాధికారులతో కలిసి హాజరై మొదటగా పరీక్షలు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "ఆరోగ్యసిరికి సరైన జీవనశైలి" అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యశాఖ తరుపున మధుమేహ నివారణ చికిత్సల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు చేయడం, చికిత్స అందించడం, డయాబెటిస్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధుమేహ వ్యాధి శరీర భాగాలను దెబ్బతీస్తుందని, దేశంలో డయాబెటిస్ ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తుందని, మధుమేహం అంటే రక్తంలో



గ్లూకోజ్ శాతం సాధారణం కంటే అధికంగా ఉండటం, మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కీలకమైన అవయవాలు దెబ్బతింటాయని, చికిత్సతో పాటు నివారించడం ముఖ్యమని తెలిపారు. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయిన ఇన్సులిన్ నిరుపయోగంగా మారడం వలన మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వయోజనులలో ఎక్కువగా కనిపిస్తుందని, అనారోగ్యకర ఆహార అలవాట్లు, ఆధునిక జీవనశైలి, అధిక స్థాయిలో కొవ్వు, ఆమ్లాలు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం తీసుకోవడం వలన కాలేయం, ప్లీహం ప్రభావితమై పని తీరు మందగిస్తుందని, తద్వారా మధుమేహం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 430 మందిలో మధుమేహాన్ని గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేసుకొని మందులు వాడటం వలన నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 92 మంది అధికారులు, సిబ్బంది మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అప్పాల ప్రసాద్, ప్రోగ్రాం ఇన్చార్జ్ లింగారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచలోహాల విగ్రహాల విరాళం

**ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త**

పట్టణంలోని పెద్దవాగు సమీపాన వెలసిన అతీ పురాతన ఆలయం శ్రీ బాలేశ్వరస్వామి ఆలయానికి మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన పంచదార మహేందర్ శర్మ, లక్ష్మి ప్రసన్న దంపతులు శుక్రవారం పంచలోహాలతో కూడిన పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాలేశ్వర్ కు ఉత్సవ విగ్రహాలను అందజేయగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాత మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన పంచదార రాంచందర్, శకుంతల జ్ఞాపకార్థం ఆలయానికి విగ్రహాలను అందజేశామని, ఆలయంలో జరిగే రథోత్సవానికి ప్రతి సంవత్సరం స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొంటామని పేర్కొన్నారు. పంచలోహాల విగ్రహాల ఖరీదు రూ. 35 వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల శంకర్, సురేష్ కుమార్, మంథెన మహేష్ కుమార్, రమ పాల్గొన్నారు.





## ఆసుపత్రికి వచ్చే రోగులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆసుపత్రి పర్యవేక్షకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల సౌకర్యార్థం ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రికి ప్రతిరోజు వైద్య చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని, వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది ఆర్ఓ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు

**తాండూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామికి పూజ చేశారు. ఆయన వెంట వేణు, మల్లికార్జున్ ఉన్నారు.



# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం

## ఎమ్మెల్సీ దండే విఠల్

**పెంచికల్‌పేట్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలలో ముఖ్యమైందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం మండలంలోని చేడ్వాయి, బొంబాయిగూడ గ్రామాలలో 20 లక్షల నిధులతో నూతనంగా మంజూరు అయినా గ్రామ పంచాయతీ భావన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రతి గ్రామానికి ఆధునిక సదుపాయాలతో కూడిన పంచాయతీ భవనాల నిర్మాణం, సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నూతనంగా నిర్మించే పంచాయతీ కార్యాలయాలు గ్రామ అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తాయని, గ్రామ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందేలా భవనాల ఏర్పాటు ఉంటుందని అన్నారు. అనంతరం చేడ్వాయి గ్రామానికి చెందిన చింతపూడి సత్తయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందగా అయన ఇద్దరు కుమార్తెలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు చెరో 25000 వేల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ ఆల్బర్ట్,ఎంఈఓ రమేష్ బాబు, ఎపిఓ సతీష్, కార్యదర్శి నరేష్ నాయకులు సముద్రాల రాజన్న,చౌదరి శ్రీనివాస్, భాస్కర్ సత్తయ్య, ఆశన్న నందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

## ఇదిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎంపీడీవో కుమారస్వామి

**వేమనపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో కుమారస్వామి అన్నారు. నాగారం, సూరారం, జిల్లెడ, బుయ్యారం గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను శుక్రవారం ఎంపీవో వెంకటేష్‌తో కలిసి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు త్వరగా పూర్తి చేయాలని, నిర్మాణం జరుగుతున్న క్రమంలో డబ్బులు అందుతాయని సూచించారు. అనంతరం బుయ్యారం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు వివరించారు. ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థుల వివరాలు, మధ్యాహ్న భోజన వివరాల అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. వీరితో ఏపీవో మహేశ్వర్ రెడ్డి, ఈసీ మధుకర్, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్యలయంలో రికార్డ్‌లను పరిశీలిస్తున్న ఎంపిఓ బాపు రావు

## ఇందారం, రామారావు పేట గ్రామ పంచాయతీలను సందర్శించిన ఎంపిఓ

**జైపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మండలంలోని ఇందారం, రామారావు పేట గ్రామపంచాయతీలను ఆప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా శుక్రవారం సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, స్మశానవాటికలను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్ నందు వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయించాలని, తయారైన ఎరువు విక్రయించి వచ్చిన మొత్తం అమౌంట్‌ను ట్రెజరీలో గ్రామ పంచాయతీ సాధారణ నిధికి జమ చేయాలన్నారు. క్రమం తప్పకుండా ట్యాంక్‌లు శుభ్రపరచాలని, రెగ్యులర్‌గా క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి రషీదులను ఆన్‌లైన్ చేయించి నెల ఆఖరి తేదీ వరకు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమును పరిశీలించి లబ్ధిదారులు కు అవగాహనా కల్పించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ పర్యటనలో ఎంపిఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు సుమన్, రజిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహాయం

**వేమనపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

ముల్కలపేట గ్రామానికి చెందిన ఇప్ప రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాజమల్లు నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కామెరా మల్లేష్ మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తా, వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.





మిఠాయిలు పంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**బెజ్జూర్,నవంబర్ 14,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్ అధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు.అనంతరం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మీద సంతృప్తిగా ఉన్నారనడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపే నిదర్శనమని వారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బూస శంకర్ యాదవ్, నాయకులు శైలేష్, అంకయ్య,కిష్టయ్య,రాకేష్,లక్ష్మణ్,శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల సమిష్టి చర్యలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

మందమర్రి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు ఇతర శాఖలతో కలిసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో బ్లాక్ స్పాట్‌లపై సంయుక్త తనిఖీలు నిర్వహించారు.శ్రీనివాస్ గార్డెన్ బొక్కలగుట్ట ఎక్స్ రోడ్ వరకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను పరిశీలించిన పోలీసులు, తక్షణ చర్యలపై సంబంధిత శాఖలతో చర్చించారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్ బోర్డులు, రాత్రి వేళల్లో దృశ్యమానత కోసం లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.గ్రామ ప్రజలు జాతీయ రహదారి దాటేటప్పుడు నిర్దేశిత ప్రదేశాలనే ఉపయోగించాలని, రైతులు పశువులను రోడ్లపై వదలొద్దని సీఐ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్, ఆర్‌అండ్‌బీ డీఈఈ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, రామకృష్ణాపూర్ ఎస్సై తలపులా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి చర్యలు కొనసాగనున్నట్లు పోలీసులు తెలిపారు.




ప్రమాద ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

## రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ రాణించాలి

**ఆసిఫాబాద్, నవంబర్, 14, ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి క్రీడలలోనూ అత్యంత ప్రతిభ కనబరచాలని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య విద్యార్థులకు సూచించారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో కబడ్డీ, వాలీబాల్, కోకో టీం లో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాయి. అక్షయ లాంగ్జంప్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. షాట్పుట్ లో స్వర్ణ ద్వితీయ స్థానంలో నిలిచింది. జోనల్ స్థాయిలో కబాడ్డి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో స్వర్ణ, కీర్తన, సంధ్యారాణి, ఖోఖోలో హర్షిక, శ్రీదేవి, జయశ్రీ, వాలీబాల్ లో భవిష్య, వైభవి, శృతిక్షలు ఎంపికయ్యారు. అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను, పిఈటి ఫౌజీయ ను ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, ఆర్సిఓలు అభినందించారు.




గెలుపొందిన విద్యార్థినిలతో ప్రిన్సిపల్ సుకన్య

## నేడు డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపక నియమకానికి డెమో

**మంచిర్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త**

గురుకుల డిగ్రీ కళాశాల (మంచిర్యాల)లో అతిథి అధ్యాపకుల నియామకానికి నేడు డెమో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్‌సిఓ సేరు శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. (కంప్యూటర్ సైన్స్) 01 (గంటల ఆధారంగా) ఖాళీగా ఉందని సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగి ఉన్న వారు నేడు మంచిర్యాల జిల్లాలో నిర్వహించబడుతున్న పురుష డిగ్రీ కళాశాలలో జరిగే డెమోకు హాజరుకావాలని కోరారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలతో హాజరు కాగలరు. ఇతర వివరాల కోసం 9603705803, 8977568214 సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**వేమనపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

విద్యుత్ మరమ్మతు కారణంగా వేమనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వేమనపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈ దీక్షిత్ ఓ ప్రకటనలో తెలిపారు. వేమనపల్లి, రాజారం, ఒడ్డుగూడెం, సుంపుటం, జాజులపేట, ముక్కుడిగూడెం, కల్లంపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# "నేటి బాలలే రేపటి పౌరులు"

## ఘనంగా బాలల దినోత్సవం

**నేరడిగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

నేరడిగొండ మండల వడూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పండిత్ జవహర్‌లాల్ నేహ్రు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోదించారు. అనంతరం ఆట పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఎం. చంద్రమోహన్, ఉపాధ్యాయులు సిహెచ్ మల్లేశ్వరి, రాజశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఉట్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

లింగోజితండా గ్రామం ఎక్స్ రోడ్డులోని నూ నలంద పాఠశాలలో చాచా నెహ్రు పుట్టినరోజు పురష్కరించుకొని బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కరెస్పాండంట్ జాదవ్ వసంత్ రావు మాట్లాడుతూ బాలలంటే నెహ్రుకు చాలా ఇష్టమని, బాలల మనసు కల్మషం లేనిదని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బాలల అభివృద్ధికి, విద్యకు గణనీయమైన కృషి చేసాం ని, దీని వలన ఆయన జన్మదినాన్ని, గౌరవార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 14న, ప్రియమైన "చాచా నెహ్రూ"కు నివాళులు అర్పించేందుకు బాలల దినోత్స వంగా జరుపు కుంటామని ఉపాధ్యాయులు విద్యార్థుల కు వివరించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో సాంస్కృతిక నైపుణ్యాలతో అలరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

"నేటి బాలలే రేపటి పౌరులు"అని ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల బండిరేవుతండాలో బాలల దినోత్సవాన్ని ఘంనగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ ఇతర విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు ఏం బీమేష్ మాట్లాడుతూ చదువు మనిషిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాందని, ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో గొప్పదని, ప్రతి విద్యార్థి ఈ విలువలను అర్థం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థానాలను సంపాదించాలి అన్నారు. నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకొని 1964 నుండి బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని, ఆయన ఉద్దేశం పిల్లల మనస్తత్వాన్ని గౌరవించడం, వారిలో సృజనాత్మకతను మేధస్సును ప్రోత్సహించడం, పిల్లలంటే అతనికి అమితాభిమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వత్సలా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఖానాపూర్‌టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

ఖానాపూర్ మండలంలోని విశ్వశాంతి గురుకుల విద్యాలయంలో శుక్రవారం చిల్డ్రన్ డే వేడుకలఉ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఫుడ్ పెస్టివెల్‌ల్లో భాగంగా వివిధ రకాల వంటకాలను వండి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజు అయిన నవంబర్ 14న చిల్డ్రన్స్ డేని నిర్వహించడం గొప్ప పరిణామమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు సునీత, టీచర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**తాండూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, అకాడమీ డైరెక్టర్ సురభి సౌమ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం గురించి పిల్లలకు వివరించారు. పిల్లలు వేసిన త్యాగదనుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

**కెరమెరి, నవంబర్ 14, ప్రభాతవార్త :**

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ సావర్ ఖేడ గ్రామం పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య మాట్లాడుతూ పిల్లలను అమితంగా ప్రేమించే మన మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని ఆరోజే ఎందుకు జరుపుకుంటామంటే ఒక దేశ భవిష్యత్తు సంపద ఆదేశంలో గల పిల్లలే అని నమ్మిన వ్యక్తి ఆయన. మొదట్లో మన ఐక్యరాజ్యసమితి చెప్పిన విధంగా నవంబర్ 20న బాలల దినోత్సవం నిర్వహించుకునేవాళ్లం. నిర్ణయించింది అందుకే ప్రపంచమంతా నవంబర్ 20న చేస్తే మనం మాత్రం 14న బాలల దినోత్సవం నిర్వహిస్తాం ప్రపంచంలోని పిల్లలందరినీ ఒక్కచోటికి చేరిస్తే వారి రూపాలే వేరుగా ఉంటాయి ఆటపాటలు వ్యవహారం ఒకే తీరుగా ఉంటుంది 1964లో నెహ్రూ మరణించాక ఆయన జ్ఞాపకార్థం ఈ పిల్లల వేడుకను ఆయన పుట్టిన రోజున నిర్వహించాలని పార్లమెంటు నిర్ణయించింది. అందుకే ప్రపంచమంతా నవంబర్ 20న చేస్తే మనం మాత్రం నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహిస్తాము. ప్రపంచంలోని పిల్లలందరినీ ఒక్కచోటకి చేరిస్తే వారి రూపాలే వేరుగా ఉంటాయి. వారి ఆటపాటలు, వ్యవహారం ఒకే తీరుగా ఉంటుంది. కల్మషాలు ఉండవు. అంత స్వచ్ఛమైన మనసు కలవారు పెరుగుతున్న కొద్దీ వారిలో అమాయకత్వం మాయమై పరిసరాల ప్రభావం పడుతుంది. ఏది ఏమైనా వారిలో మానవత్వం చివరి వరకు నిలిచేలా చూడాల్సిన బాధ్యత గురువులు తల్లిదండ్రులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రకాష్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.





వేషధారణలో విద్యార్థులు



**మందమర్రి, ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి పౌరులు అంటూ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 14 శుక్రవారం రోజున మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ ఎన్నో సేవలు అందించడం జరిగిందని, స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారని, బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలలో పాల్గొని అనేకసార్లు జైలుకు కూడా వెళ్లారని అన్నారు. భారత ప్రధానమంత్రిగా మూడు సార్లు ఎంపికై భారత దేశ అభివృద్ధి పథంలో నడపడానికి పంచశీల సూత్రాలను కలిగిన ఉద్యమాన్ని ప్రవేశపెట్టి భారత దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. నెహ్రు అంటే చిన్నారులకు ఎంతో ఇష్టమని ఆయనను ప్రేమతో చాచా నెహ్రూ అని పిలిచేవారని, ఆయన పుట్టిన రోజును దేశమంతా చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటారని, గొప్ప గొప్ప నాయకుల జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకొని ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకువచ్చే విధంగా ఆలోచించాలని మరియు భావిభారత పౌరులుగా, ఉత్తములుగా ఉండాలని, నెహ్రు అవలంబించిన విధానాల వల్లే మన దేశం బాగా అభివృద్ధి చెందింది అని, ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి యొక్క భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవికుమార్, ప్రైమరీ ఇన్చార్జి సునీత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ తిరుమల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవిందరెడ్డి అభినందించారు.






కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ ప్రకాష్






నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు









# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సిరికొండ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ విజయోత్సావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక పతకాలు అందుకుంటున్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు ఈ జూబ్లి విజయం ఒక కొత్త ఉత్సాహం నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రఘురామ్, అనిల్, నాయకులు ఆలం రాజన్న, నర్సింలు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాల్లో పాల్గొనడంతో సిరికొండ మండల కేంద్రం పండగ వాతావరణాన్ని తలపించింది.

**బజార్‌హాత్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయం సందర్భంగా శుక్రవారం భారీగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జెల్కె పాండురంగ్ మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణసంచా కాల్చి విజయోత్సాహాన్ని పంచుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, మాట్లాడుతూ, ఈ విజయం తెలంగాణలో ప్రజాపాలన బలోపేతానికి శుభసూచకమని, నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ హయాంలో మరింత బలోపేతంగా ముందుకు సాగాలని చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఊపుతో పార్టీ సత్తా చాటుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. విజేత నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేస్త్రం జోగుబాపు, శివుడు, రమణ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

**నేరడిగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజా పాలన గెలిచిందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడంతో శుక్రవారం మండల కేంద్రంలో టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ మన బీసీ బిడ్డను ఓడించడానికి బిఆర్ఎస్ నాయకులు చాలా విశ్వప్రయత్నాలు చేశారని కానీ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా బోథ్ నియోజకవర్గంలో 10కి 10 జడ్పీటీసీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**ఉట్నూర్, నవంబర్ 14,ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు కార్యకర్తలు టపాకాయలు కాల్చి, నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్, బిరుదుల లాజర్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, దాసండ్ల ప్రభాకర్, బానోత్ జైవంత్, దూట రాజేశ్వర్, రాధ బాయ్, పరమేశ్వర్, రాజ్ కుమార్, నందం కలిమ్, అహ్మద్ తదితరుకు పాల్గొన్నారు.

**ఉట్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాయని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో పార్టీ శ్రేణులు ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయానికి చేరుకొని బాణసంచా కాల్చారు. పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు. సోనియా, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. జూబ్లీహిల్స్‌లో తాను ప్రచారం చేసినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, అప్పుడే మా అభ్యర్థి గెలుపు ఖాయంగా భావించానని పేర్కొన్నారు. ఈ విజయం కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగాపూర్ మాజీ సర్పంచ్ సునిల్ జాదవ్, నార్నూర్ యూత్ అధ్యక్షులు మహమ్మద్ జబ్బర్ హైమద్, రాజక్క, సంతోష్, రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**నార్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా నార్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే, డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, దళిత రత్న కోర్రల మహేందర్, చౌహన్ ప్రకాష్, నసీర్, నిజాం, నరహరి, రామదాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







## జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రభుత్వ పనితీరుకు ప్రజల మద్దతు స్పష్టం

**ఎమ్మెల్సీ దండే విఠల్**

**కాగజ్‌నగర్,నవంబర్ 14 ప్రభాత వార్త :**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వంపై నమ్మకం ఏ స్థాయిలో ఉందో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన ఫలితమే చెబుతోందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విజయోత్సవాలు నిర్వహించారు. బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుంటూ కార్యకర్తలు ఊరేగింపుగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ప్రజలు పూర్తిగా ఖండించారని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు మద్దతుగా నిలిచిందన్నారు. ఈ ఫలితం శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులకు సంబరాలు తెచ్చిందని పేర్కొన్నారు.ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని, ప్రజల ఆదరణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు.



# గ్రంధాలయాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

**ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

గ్రంధాలయాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో హాజరై వారోత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను భాగంగా ఈనెల 14 నుండి 19 వరకు వారం రోజులపాటు జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, వక్తృత్వ పోటీ, చిత్రలేఖనం, వ్యాసరచన, ధ్యానం, వ్యక్తిత్వ అభివృద్ధి, పాటలు, రంగోలి, మెహందీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని అన్ని హంగులతో పూర్తి సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచడం జరిగిందని, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయని, అభ్యాసకులు గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠకుల కొరకు దినపత్రికలు, వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, లైబ్రేరియన్లు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.


వారోత్సవాలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ తివారి

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో సంబరాలు

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంపై బాణాసంచా, మిఠాయిల పంపిణీ




సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి, నవంబర్ 14, ప్రభాతవార్త**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, మరోసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. ప్రత్యేకించి కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా అహర్నిశలు కృషి చేసి పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే మరో ఇన్‌ఛార్జ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణల కృషి అభినందనీయమని, వారి నాయకత్వం, వ్యూహాలతో కాంగ్రెస్ విజయం సాధించగలిగిందని మందమర్రి పట్టణ కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, ఎస్సీ సెల్ నాయకులు ఆకారం రమేష్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, గుడ్ల రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, బండి శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సట్ల సంతోష్, మాయ తిరుపతి, రండ్ల నరసింహా, అందుగుల లక్ష్మణ్, నూతి అంజి, వేణు, ఎర్ర రాజు, వనం నరసయ్య, తూముల శ్రీనివాస్, గట్ల సారంగపాణి, రాజేష్, మొగిలి రమేష్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


తాండూర్‌లో సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

**కెరమెరి, నవంబర్ 14 ప్రభాతవార్త :**

జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25000 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు ఆత్రం కుసుమ రావ్ మాజీ జడ్పీటిసి ఆత్రం లక్ష్మణ్ రావ్ మాజీ సర్పంచ్లు ఉత్తం నాయక్ లింబా రావ్ జలపతీ శంకర్ నాయక్ జగన్నాథ రావ్ నాయకులు శ్రీనివాస్ బాబూసింగ్ తిరుపతి నాగేష్ దేవదాస్ హనుమంతు పాలక్ రావ్ భీమ్ రావ్ సుదర్శన్ విజేస్ గిడ్డప్ప బాబూరావు సిరాజ్ తది తరులు పాల్గొన్నారు

**తాండూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐబి లో జాతీయ రహదారిపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్స వ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, నాయకులు సిరంగి శంకర్, సుందిళ్ల భూమయ్య, సురేష్, సాగర్, తిరుపతి, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి పౌరులు అంటూ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనాటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మండల విద్యాధికారి జాడి పోచయ్య అలాగే పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ యం.రాజ రమేష్‌లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యాధికారి ప్రసంగిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకు వచ్చే విధంగా ఆలోశించాలని, భావి భారత పౌరులుగా, ఉత్తములుగా ఉండాలని కోరారు. అలాగే పాఠశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ నెహ్రూ అవలంభించిన విధానాల వల్లే మన దేశం బాగా అభివృద్ధి చెందింది అని, ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని వారి మొక్క భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కనువిందు చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**జైపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని జైపూర్, ఇందారం, కుందారం, శెట్టిపెల్లి, నర్సింగపూర్ గ్రామాల్లోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో అలరించగ, మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్థానిక నాయకులు స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.

**రామకృష్ణాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

పట్టణంలోని సెయింట్ జోసెఫ్స్ పాఠశాలలో బాలల దినోత్స వం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు వివిధ వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈదునూరి సారంగరావు మాట్లాడుతూ, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్స వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి పరస్పర ఐక్యతతో, ప్రేమ-స్నేహాలతో ఎదగాలని సూచించారు. అనంతరం, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రజిత, గంగారపు గౌతం కుమార్, సుదీప్, రజితతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవ సంబరాలు



నెహ్రు చిత్ర పటానికి పూల మాల వేస్తున్న ఉపాధ్యాయులు

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు

**కాగజ్‌నగర్,నవంబర్ 14, ప్రభాత వార్త**

కళ్యాణలక్ష్మి ౖ, షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ,రూరల్ మండలాలకు చెందిన 122 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ౖ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడిఎఫ్) కింద రూ. 18.70 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణ పారిశుధ్యం మెరుగుపడేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుకర్, కమిషనర్ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, అలాగే ధోతుల శ్రీనివాస్, కోట వేణు, కార్తీక్, సుమన్, రేహన్, మాజిద్, సదానందం, గణపతి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు



## పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

### ఇంచార్జి హెచ్‌ఎం అశోక్

**వేమనపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంచార్జి హెచ్‌ఎం జి. అశోక్ సూచించారు. శుక్రవారం వెమనపల్లి జడ్పీహెచ్‌స్ నందు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో మన పిల్లలకు ఆనందకరమైన బాల్యం కల్పించడం పై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా? లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థం తెలుస్తుందని వివరించారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం పీఈటీ నీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ రోజు చెల్డ్రస్ డే సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా టీచర్స్ మారి పాఠశాల సిబ్బందిగా విధులు నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు

**వేమనపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

దాస్నాపూర్ బాలుర ఏహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల క్రీడా మైదాన ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి విద్యార్థులకు ఆడుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని గ్రహించి నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ట్రాక్టర్ సాయంతో క్రీడా మైదానాన్ని చదును చేయించారు. దీని ద్వారా విద్యార్థులు క్రీడ మైదానంలో ఆటలాడడం వల్ల ఆరోగ్యంగాను సామాజికంగాను మెంటల్ స్ట్రాంగ్‌గా ఉండి విద్యా బోధనకు తోడ్పడతాయని జగదీశ్వర్ రెడ్డి తెలియజేశారు. క్రీడ మైదానాన్ని అందంగా తీర్చిదిద్దిన పోలీస్ శాఖ వారికి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ్ పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో హెడ్ కానిస్టేబుల్ హేబీనైజర్, కానిస్టేబుల్ సాయికుమార్, శ్రీకాంత్ ఉన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**లక్షెట్టిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని ఊత్కూర్‌కు చెందిన చరణ్ మోతిలాల్ (36) గురువారం సాయంత్రం 6 గంటలకు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. మృతుడు రాజస్థాన్ నుంచి 15 సంవత్సరాల క్రితం లక్షెట్టిపేటకు వచ్చి ఇక్కడ వినాయకులను తయారు చేసి తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. మృతునికి తన భార్యకి అప్పుడప్పుడు కుటుంబంలో గొడవలు జరిగేవి. అదే క్రమంలో వినాయక చవితి పండుగ అయిన తర్వాత మృతుడు అతని భార్యతో గొడవ పడగా భార్య తన ముగ్గురు పిల్లల్ని మృతం దగ్గర వదిలేసి రాజస్థాన్ లోని వాళ్ల తల్లిగారింటికి వెళ్లిపోయింది. అప్పటినుండి మృతుడు దిగులు పడుతూ ఉండేవాడు భార్యకి ఫోన్ చేసి రావాలని చెప్పిన తను రాకపోవడంతో గతంలో రెండుసార్లు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశాడు. తాను ఎంత చెప్పినా రాకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని తమ్ముడు చరణ్ బికారాం ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## అయ్యప్ప మాల ధరించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ౖ అయ్యప్ప మాలధరించి దీక్ష తీసుకున్నారు.. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలోని అయ్యప్ప ఆలయంలో అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో రెబ్బనకు చెందిన గురుస్వామి శర్మ అత్యంత పవిత్రమైన అయ్యప్ప మాలను ఎమ్మెల్యేకు వేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే భర్తతో పాటు పలువురు అయ్యప్ప మాలను ధరించారు. ఈ అయ్యప్ప మండల దీక్షను స్వీకరించడం ద్వారా స్వామివారి పట్ల తనకున్న భక్తిని ఎమ్మెల్యే చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

## శనగసాగులో సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కెరిమెరి,నవంబర్ 14 ప్రభాతవార్త :**

శనిగ సాగులో సమగ్ర పంటల పై యాజమాన్య పద్ధతులను పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రసూన అన్నారు మండలంలోని సాకడ గ్రామంలో శుక్రవారం శనిగ పంటలు సమగ్ర చీడపీడల పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతులు వాడాలని సూచించారుకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా. మహేష్, డా. స్రవంతి, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి యోగేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, ఆదర్శ రైతు కేంద్రీ బాలాజీ, కొమురం ననేశ్వర్, రాంచందర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజనోత్సవం

**సారంగాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ నెల 13న జిల్లా యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువత జానపద, నృత్య, పాటలు, కవిత్వం, వ్యాసరచనలు, పెయింటింగ్, ఉపన్యాసం, ఇన్నోవేషన్ అంశాలలో సృజనాత్మకత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జామ్ కేజీబీవీ విద్యార్థులు దివిజ, లహరిలు ఇన్నోవేషన్‌లో ఇస్కాలెటర్‌తో జీబ్రా క్రాసింగ్ చేయడన్ని ఆవిష్కరించారు. వారు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.



బహుతులు అందుకుంటున్న దివిజ, లహరిలు

## ప్రతి పేదవాని కనీస జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే బ్రాక్ లక్ష్యం

### సెర్ప్ ప్రోగ్రాం మేనేజర్ రవీందర్

**లింగాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

మండలంలోని ప్రతి గిరిజన గ్రామాల ప్రజలను ఆర్థికంగా సామాజికంగా మెరుగుపడే విధంగా కృషి చేయడం జరుగుతుంది. బ్రాక్ ద్వారా గ్రామాలలో సిఆర్పిలు ఇంటింటికి తిరిగి వారి జీవన స్థితిగతులను సర్వే చేయడం జరుగుతుంది. సర్వే ద్వారా గ్రామంలో తెలుసుకున్న అంశాలను పరిగణలోకి తీసుకొని ఆ గ్రామ ప్రజలకు ఏమి చేస్తే వారి కనీస జీవన ప్రమాణాలు మెరుగుపడతాయో తెలుసుకుని బ్రాక్ ద్వారా వారికి రుణాలు మంజూరు చేయించి వ్యాపారం చేసుకొనే విధంగ ప్రోత్సహించడం జరుగుతుంది. ఆ వ్యాపార స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వ్యాపారానికి కావలసిన సలహా సూచనలు ఇవ్వడం జరుగుతుంది ప్రతి పేదవాడు కూడా కనీస వసతులు విద్యా వైద్యం జీవన సదుపాయం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సూర్యకాంత్. బ్రాక్ మండలమండల కోఆర్డినేటర్ రవీందర్ . కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ప్రదీప్. కైలాస్. మీనా. సువర్ణ. సీఆర్పీలు. వివోఏ లు బాలు. జగ్నాక జ్యోతిరామ్. జాదవ్ బాబూలాల్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



సిఆర్పి లకు దిశానిర్దేశం చేస్తున్న సెర్ప్ ప్రోగ్రాం మేనేజర్



## బాల్యం ఉజ్వల భవిష్యత్తుకు పునాది

### బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ భాస్కర్ రెడ్డి

**తాండూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

బాల్యం ఉజ్వల భవిష్యత్తుకు పునాదిలాంటిదని బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రముఖుల వేషధారణతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుంటే చిన్నారులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. బాల్య దశ నుంచిఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని సూచించారు. విద్యార్థులతో కలిసి జిఎం,అధికారులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ ఓటుజిఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డీజీఎం (ఐఈడి)ఉజ్వల్ కుమార్ బెహరా,డీజీఎం (సివిల్) మదీనా బాషా, వర్క్ షాప్ హెచ్ ఓ డి జ్ఞానేశ్వర్,ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు రవితేజ పాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్య

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిర్పూర్ (టి), నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శుక్రవారం రోజున శ్రీరామ జిన్నింగ్ మిల్లువద్ద కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలను మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్య ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు దళారులకు అమ్మకుండా జిన్నింగ్ మిల్లులోప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 8110 ఇస్తున్నందున దళారీ వ్యవస్థ నిర్మూలనకై కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. పత్తిలో తేమశాతం 8 నుండి 12 ఉన్నట్లయితే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంగల్ రెడ్డి,డిఎమ్ఓ అశ్వక్,మార్కెట్ సెక్రటరీ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్,మార్కెట్ సూపర్వైజర్ మనోజ్,జేఎంఎస్ పవన్,రైతులు డోగ్రి రూపులాల్,ఎకౌంకర్ శంకర్,గోపాల్ స్వామి,తోట శీను,కోటేష్ కిర్మారేసంతోష్,కొడిపే శ్రీశైలం,అదే మారుతి,వడై పెంటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజనోత్సవాల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

**సారంగాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**




సారంగాపూర్ మండలం జామ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు-2025లో ప్రతిభ చాటారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం జరిగిన ఈ పోటీల్లో జానపద నృత్యం, చిత్రలేఖన విభాగాల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. జానపద నృత్య విభాగంలో విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబర్చి మూడవ స్థానాన్ని సాధించడం విశేషం. ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ బి సంగీత, పాఠశాల సిబ్బంది విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థినుల విజయంతో పాఠశాలలో ఆనందం వెల్లివిరిసింది.

# 67వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కాగజ్‌నగర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**




గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో 67వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞాన వంతులు కావాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన తర్వాత యూనివర్సిటీలలో చదవడం జరుగుతుందని కాబట్టి ఇప్పటినుండే వివిధ రకాల పుస్తకాల గురించి వాటి వినియోగం గురించి మంచి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్షీ ్మ నరసింహం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలను కళాశాలలో నిర్వహించడం జరుగుతున్నదని విద్యార్థులు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగాలను సాధిస్తారని దానికి అనుగుణంగా తమ ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా గ్రంథాలయాన్ని పుస్తకాలను చదవడం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని, చినిగిన చొక్కా వేసుకున్న ఫరవాలేదు కానీ ప్రతి విద్యార్థి పుస్తకాలను కొనుగోలు చేయాలని అనే సామెతను గుర్తు చేశారు. సెల్ ఫోన్ ఎక్కువగా వాడటం వల్ల దుష్పరిణామాలు ఉంటాయి కాబట్టి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఫ్యాకల్టీ తూడూరు దత్తాత్రేయ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెంకటేశ్వర్లు,శారద,ముంజం రాజేశ్వర్,కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ వీరమల్ల, దేవేందర్, రోజ్ మేరీ,గెస్ట్ లెక్చరర్లు,నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో తీరిన నీటి కష్టాలు

**ఉట్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని దంతనపల్లి మాలగూడలో నిత్యం చేతి పంపు చెడిపోవడంతో నీటి కష్టాలు ఎదురవ్వడంతో, గ్రామస్తులు ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ దృష్టికి తీసుకేళ్లారు, ఎమ్మెల్యే చొరవతో నూతన మోటార్‌ను బిగించి నీటి సమస్యలను తీర్చారు. ఎమ్మెల్యే స్పందించిన తీరుపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పోలీస్ టాస్క్ ఫోర్స్‌కు చిక్కిన పేకాట రాయుళ్లు

**ఆసిఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

పేకాట ఆడుతున్న వారిని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందంపట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని బోంధగూడ, రౌతాసంకేపల్లి గ్రామాలకు చెందిన ప్రహల్లాద్ ఇంటిపై దాడి చేసి ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.4,800 నగదు, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకొని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలను భంగపరిచే జూద కార్యకలాపాలపై ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని,ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ టాస్క్‌లో ఎస్ఐ రాజు,టాస్క్ ఫోర్స్ బృందం మహమ్మద్, విజయ్, రమేష్, సంజీవ్, దేవేందర్,శేఖర్ పాల్గొన్నారు.



పట్టుబడిన నిందితులతో టాస్క్ ఫోర్స్ పోలీసులు

## అడెల్లి పోచమ్మకు పంపి పీఠాధిపతి పూజలు

**సారంగాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి పోచమ్మ విగ్రహ పున ప్రతిష్టాపన అనంతరం తొలిసారిగా శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి అమ్మవారికి శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా పంపి పీఠాధిపతి మాట్లాడుతూ అమ్మవారి దేవాలయాన్ని ఎంతో అద్భుతంగా కృష్ణశిలలతో నిర్మించారని ప్రశంసించారు. స్థల పురాణం చాలా గొప్పది అని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉంటాయని అన్నారు. ఆయన వెంట మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సతీసమేతంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడెల్లి పోచమ్మ చైర్మన్ భోజగౌడ్, సభ్యులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అయిర నారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజేశ్వర్ రావు, మాధవరావు, బొల్లోజి నర్సయ్య, ఆలయడైరెక్టర్లు, ఆలయ అధికారి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సహకార వారోత్సవాలు

**నేరడిగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సహకార కార్యాలయం ఆవరణలో సహకార వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ సాబ్లె కిషోర్సింగ్ కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగభూషణ్, సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.







# పోరాట యోధుడు లహూజీ సాల్వే

**నార్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

స్వాతంత్ర సమరయోధుడు లహూజీ సాల్వే గొప్ప పోరాట యోధుడని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్‌లో లహూజీ సాల్వే 231వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లహూజీ సాల్వే స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని అన్నారు. ఆయనను ఆదర్శనంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే, శితిలీది ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, చౌహన్ యశ్వంత్ రావ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, లహూజీ సాల్వే మండల కమిటీ అధ్యక్షుడు గణేష్, దిగంబర్ గాయక్వాడ్, దళిత రత్న కోర్రల మహేందర్, రాము జీవాలే, రాజ్ పొంగే సంజు, పోహార్ మోహన్, సంజయ్ ఆడే, ప్రకాష్ చౌహన్, సంజీవ్, సునీల్ బర్కుంబే, నసీర్, డాక్టర్ గణేష్, ప్రేమ్‌దాస్, ఉపేందర్ తదితరులున్నారు.

**ఉట్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

లాహుజీ సాల్వే అడుగుజాడల్లో నడవాలని హస్నాపూర్ గ్రామ కమిటి అధ్యక్షులు వాఘ్మారే కిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో లాహుజీ సాల్వే 231వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా లాహుజీ సాల్వే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాఘ్మారే కిరణ్ మాట్లాడుతూ ప్రజలు లాహుజీ సాల్వే అడుగుజాడల్లో నడవాలని బ్రిటిష్ సామ్రాజ్యాని పతనం చేయడానికి బలమైన సైనంను తయారు చేసిన ఘనత లాహుజీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జాధవ్ ఉపేందర్, ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జ్ దాస్రే రాంప్రసాద్, ఉపసర్పంచ్ నేదునూరి అశోక్, నాయకులు షేక్ జావిద్, గవాలే ఆనందరావు, గవాలే న్యానుబా, ఏరోలే మారుతి, వాగ్మారే భుజంగరావు, కాంబ్లే రవికుమార్, పరుశురాం, గ్రామప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# ఎంపీపీఎస్ చెక్‌పోస్టు కాలనీ పాఠశాలలో బాలల దినోత్సవం

**ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్‌లోని ఎంపీపీఎస్ చెక్‌పోస్టు కాలనీ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడు భుక్య కలేరామ్, పాఠశాల బృందం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భుక్య కలేరామ్ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, నెహ్రూ యొక్క జీవిత చరిత్రను పిల్లలకు వివరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, ఎస్ఎంసీ కమిటి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ ఆరెగూడ పాఠశాలకు పోలీసుల చేయూత

## పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం జడ్పీహెచ్ఎస్ ఆరెగూడ పాఠశాలకు పోలీసులు చేయూతనందించారు. బాలల దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, ఇస్గాం ఎస్ఐ కళ్యాణ్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా సీఐ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన రౌతు వంశీ విద్యార్థి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పరమశివలను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసేందుకు తమవంతుగా క్రీడా సామాగ్రి అందజేయడం సంతోషకరమని అన్నారు. పాఠశాల తరపున కాగజ్‌నగర్ రూరల్ సిఐ, ఈస్గాం ఎస్ఐలను ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలోమాజీ ఉపసర్పంచ్ సంతోష్, పేరెంట్స్ సిహెచ్ గిరి ప్రసాద్, నానాజీ, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, కిరణ్ కుమార్, సుగుణ, ఆయేషా, సిద్దిక, సిఆర్పి తుకారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామాగ్రి పంపిణి చేస్తున్న సీఐ,ఎస్ఐ

# ఘనంగా బిర్స ముండా జయంతి వేడుకలు

**ఉట్నూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

జనజాతి గౌరవ దివస్‌భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలను శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బిర్సముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చారాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టేకం హరిప్రసాద్, రాష్ట్ర మహిళా ఎస్టి మోర్చా మెంబర్ జాదవ్ సుమన్ బాయి, సీనియర్ నాయకులు గుగ్లావత్ శ్రీరాం నాయక్, లీగల్ సెల్ నాయకులు భానోత్ జగన్ అడ్వకేట్, భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, నిర్మల్ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, సాడికే రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ సిపతి లింగాగౌడ్, నాయకులు పందిరి భీమన్న, వైద్య శ్రీనివాస్, మంగలి రాహుల్, చింతల రమణ, పెంటా కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



బిర్సముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్

**ఖానాపూర్ టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

ఖానాపూర్ పట్టణంలోని శివాజీనగర్‌లో గల తిమ్మాపూర్ మహాలక్షి  ్మ ఆలయ కమిటీ కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కారింగుల గోపాల్ కిషన్, అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష ్మణ్, ఉపాధ్యక్షులుగా మంత్రారాజ్యం దేవేందర్, తాళ్లపల్లి రాజా గంగన్న, గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ద్యావతి రాజేశ్వర్, కోశాధికారిగా కారంగుల రాములు, ఉప కోశాధికారిగా పిస్పాటి వెంకటప్పయ్య, సహకారదర్శిగా గోడపురం సందీప్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుమ్మనపల్లి లక్ష ్మణ్, సంస్కృత కార్యదర్శిగా పచ్చిమట్ల సాగర్‌గౌడ్, ముఖ్య సలహాదారులుగా గంజి నరసయ్య, ఆకుల శ్రీనివాస్, బక్కశెట్టి కిషోర్, వెంకట మహేంద్ర, కరప శ్రీనివాస్, సూర్యప్రకాష్ రెడ్డి, తుమ్మనపల్లి వెంకటరమణ, అక్షంతల ప్రభాకర్, అమరవీణ శంకర్ గౌడ్, బుర్ర రాజారాం గౌడ్, జిఎల్‌వి ప్రసాద్ కారింగుల సుమన్ కాసరపు మల్లయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాము, దాసరి రాజన్న, గుగ్గిల శంకర్ గౌడ్, బక్కశెట్టి శ్రీనివాస్, సల్ల జలంధర్, కంకట జనార్ధన్, నల్ల రాజేశ్వర్, అమంద రాజు సింగు, ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల

## వాంకిడిలో బాల్య వివాహాలపై అవగాహన

**నేరడిగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల సూచించారు. శుక్రవారం మండలంలోని వాంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడంతో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. అనంతరం కిషోర బాలికల గ్రూప్ తయారు చేసి ఫోక్సో చట్టం, బాల్య వివాహాల చట్టంపై వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి వినోద్ బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.